సల్ఫర్ దాని సమ్మేళనాలు

సల్ఫర్ తయారీ, దాని రూపాంతరాలు

1. సల్ఫర్ భూగర్భంలో ఏ రూపంలో లభిస్తుంది?

జ. మూలక రూపం

2. కాపర్ పైరటీస్ ఫార్ములా?

జ. CuS

3. సిన్నాబార్ సాంకేతికం?

జ. HgS

4. గెలీనా అంటే?

జ. లెడ్ సల్ఫైడ్

5. బొగ్గు, పెట్రోలియం ఉత్పన్నాల్లో సల్ఫర్ పరిమాణం?

జ. స్వల్పం

6. ఉల్లి, వెల్లుల్లి, గుడ్లు, గోళ్లు, వెంట్రుకల్లో తక్కువ పరిమాణంలో లభించే మూలకం?

జ. సల్ఫర్

7. భూగర్భ ఉపరితలంలో లభించే ధాతువుల నుంచి సల్ఫర్‌ను సంగ్రహణం చేసే పద్ధతి?

జ. సిసిలీ పద్ధతి

8. ఫ్రాష్ పద్ధతిలో సల్ఫర్‌ను ఏ విధంగా సంగ్రహణం చేస్తారు?

జ. భూగర్భ లోతైన పొరల నుంచి

9. సల్ఫర్ ధాతువులో సల్ఫర్ శాతం?

జ. 15 – 25 శాతం

10. సిసిలీ పద్ధతిలో సల్ఫర్ ధాతువును మండించే కొలిమి పేరు?

జ. కాల్కరోని

11. సిసిలీ పద్ధతిలో సల్ఫర్ సంగ్రహణం చేయడానికి ఎంత శాతం సల్ఫర్‌ను మండిస్తారు?

జ. 30 శాతం

12. అమెరికాలోని లూసియానాలో సల్ఫర్‌ను సంగ్రహించడానికి ఉపయోగించే పద్ధతి?

జ. ఫ్రాష్

13. ఫ్రాష్ పద్ధతిలో నీటి ఆవిరి పంపులో ఉష్ణోగ్రత, వేడి గాలిని ఏ పీడనం వద్ద పంపాలి?

జ. ఉష్ణోగ్రత = 250^{o}C, పీడనం = 35 ఎట్మాస్ఫియర్లు

14. ఫ్రాష్ విధానంలో స్వచ్ఛమైన గంధక శాతం?

జ. 99.5 శాతం

15. ఫ్రాష్ పద్ధతిలో ఎమల్షన్‌ల రూపంలో లభ్యమైన సల్ఫర్‌ను ఎక్కడ ఘనీభవిస్తారు?

జ. కర్రతొట్టెల్లో

16. సిసిలీ పద్ధతిలో లభించిన మలిన సల్ఫర్‌ను ఎక్కడ శుద్ధి చేస్తారు?

జ. ఇనుప తొట్టెలో

17. మూలకం ఒకే ప్రావస్థలో రెండు లేదా అంతకంటే ఎక్కువ రూపాల్లో ఉండటాన్నేమంటారు?

జ. రూపాంతరం

18. సల్ఫర్ రూపాంతరాలకు రసాయన ధర్మాలు ఒకే విధంగా ఉండి భౌతిక ధర్మాలు వేర్వేరుగా ఉండడానికి కారణం?

జ. సల్ఫర్ పరమాణువుల అమరిక వేరుగా ఉండటం వల్ల

19. అన్నింటికంటే స్థిరమైన రూపం ఉన్న సల్ఫర్ రూపాంతరం?

జ. రాబిక్ సల్ఫర్ లేదా అష్టముక లేదా ∝ (ఆల్ఫా) సల్ఫర్

20. రాంబిక్ సల్ఫర్ ఏ ద్రావణిలో కరుగుతుంది?

జ. కార్బన్ డై ఆక్సైడ్ ద్రావణిలో

21. రాంబిక్ సల్ఫర్ ద్రవీభవన స్థానం?

జ. 112.8^{o}C

22. సల్ఫర్ అణు ఫార్ములా?

జ. S_8

23. కిరీటం లేదా వలయాకార రూపంలో ఉన్న సల్ఫర్ రూపాంతరం?

జ. అష్టముఖ సల్ఫర్

24. మోనోక్లినిక్ లేదా బీటా లేదా ప్రిస్మాటిక్ సల్ఫర్ ద్రవీభవన స్థానం?

జ. 119.2 ^{0}C

25. సల్ఫర్ పరివర్తన ఉష్ణోగ్రత?

జ. 96 ^{0}C

26. సల్ఫర్ పరివర్తన ఉష్ణోగ్రత వద్ద సల్ఫర్ రూపాంతరాలు ఏ విధంగా మారుతాయి?

జ. రాంబిక్ సల్ఫర్ నుంచి మోనో క్లినిక్ సల్ఫర్‌గా

27. గలన సల్ఫర్‌ను చల్లని నీటిలో పోస్తే ఏర్పడే రబ్బరు లాంటి పదార్థం?

జ. ప్లాస్టిక్ సల్ఫర్

28. ప్లాస్టిక్ సల్ఫర్ అణు నిర్మాణం?

జ. పొడవైన గొలుసుల రూపం

29. సల్ఫర్ భాష్పీభవన ఉష్ణోగ్రత?

జ. 444^{0}C

30. సల్ఫర్‌ను 444^{0}C కు వేడి చేస్తే సల్ఫర్ భాష్పాలు ఏర్పడి, వాటిని చల్లార్చితే ఏర్పడే సల్ఫర్?

జ. సల్ఫర్ పుష్పాలు లేదా Flower of Sulphur

31. పసుపు రంగుతో స్ఫటిక ఘనరూపంలో ఉన్న సల్ఫర్ రూపాంతరం?

జ. రాంబిక్ సల్ఫర్

32. మైనపు రంగు పారదర్శకమైన స్ఫటిక ఘనం ఉన్న సల్ఫర్?

జ. మోనో క్లినిక్

33. ప్లాస్టిక్ సల్ఫర్ భౌతిక స్థితి?

జ. గోధుమ రంగు ఘనం

34. ఎక్కువ సాపేక్ష సాంద్రత ఉన్న సల్ఫర్ రూపాంతరం?

జ. రాంబిక్ సల్ఫర్

35. సల్ఫర్ డై ఆక్సైడ్ వాయువును గుర్తించడానికి ఉపయోగించే పరీక్ష?

జ. పొటాషియం డైక్రోమేట్‌లో ముంచిన కాగితంను ఆకుపచ్చగా మార్చుతుంది

36. హైడ్రోజన్ సల్ఫైడ్‌ను గుర్తించడానికి చేసే పరీక్ష?

జ. లెడ్ ఎసిటేట్ ద్రావణంలో ముంచిన వడపోత కాగితాన్ని నల్లటి లెడ్ సల్ఫైడ్‌గా మార్చుతుంది

37. చర్మ వ్యాధుల నివారణకు ఉపయోగించే పదార్థం?

జ. మెర్క్యూరిక్ సల్ఫైడ్

38. జింక్‌తో సల్ఫర్‌ను కలిపి వేడిచేయగా మిశ్రమం ఏ రంగు మంటతో మండి ZnSను ఏర్పరుస్తుంది?

జ. ఆకుపచ్చరంగు మంట

39. $Cu + S \rightarrow CuS$ రసాయన చర్యలో అధిక ఉష్ణం వెలువడితే ఈ చర్యను ఏమంటారు?

జ. ఉష్ణమోచక చర్య

40. కార్బన్ డై సల్ఫైడ్ తయారీలో ఉపయోగించే పదార్థం?

జ. గంధకం

41. కాగితం పరిశ్రమలో విరంజనకారిగా ఉపయోగించేది?

జ. కాల్షియం సల్ఫైడ్

42. గన్‌పౌడర్‌లో ఉన్న మిశ్రమ పదార్థాలు?

జ. సల్ఫర్, బొగ్గు పొడి, పొటాషియం నైట్రేట్

43. ఏ రబ్బర్‌తో చేసిన పదార్థాల ఆకారాలు మారవు?

జ. వల్కనీకరణం చేసిన రబ్బరు

44. తాజ్‌మహల్ లాంటి పాలరాతితో నిర్మించిన కట్టడాలకు హాని కల్గించే కారకం?

జ. సల్ఫర్ డై ఆక్సైడ్

45. సల్ఫర్ ఆక్సైడ్‌లు?

జ. SO_2, SO_3

46. సల్ఫ్యూరికామ్లం నుంచి నీటిని తొలగించగా ఏర్పడేది?

జ. SO_3

47. పదార్థం రంగును పోగొట్టే చర్య?

జ. విరంజన చర్య

48. విరంజనకారిగా పనిచేసే పదార్థం?

జ. సల్ఫర్ డై ఆక్సైడ్

49. కీటక నాశకాలకు ఉదాహరణ?

జ. ఫంగిసైడ్స్, పెస్టిసైడ్స్

50. కార్బన్ డై సల్ఫైడ్ అనేది?

జ. ద్రావణి

51. ఆంటి సెప్టిక్, మలాముల తయారీలో ఉపయోగించే పదార్థం?

జ. సల్ఫర్

52. శ్వాస సంబంధిత వ్యాధులు కలుగ జేసే వాయువు?

జ. సల్ఫర్ డయాక్సైడ్

53. అగ్ని పర్వతాలు, బొగ్గు పరిశ్రమల నుంచి వెలువడు వాయువుల్లో ఉండేది?

జ. సల్ఫర్ డయాక్సైడ్

54. $Cus + O_2 \rightarrow CuO + SO_2\uparrow$ సమీకరణంను తుల్యం చేయండి?

జ. $2Cus + 3O_2 \rightarrow 2CuO + 2SO_2\uparrow$

55. సల్ఫర్ డై ఆక్సైడ్ తయారీలో కాపర్‌కు కలపాల్సిన ఆమ్లం?

జ. గాఢ సల్ఫ్యూరికామ్లం

56. సల్ఫర్ డై ఆక్సైడ్ వాయువును ప్రయోగ శాలలో సంగ్రహించడానికి ఉపయోగించే పాత్ర?

జ. ఊర్ధ్వముఖ స్థాన భ్రంశం

57. SO_2 గాలికంటే ఎన్ని రెట్లు బరువైంది?

జ. 2 ½ రెట్లు

58. ఊపిరి ఆడనీయని, విషపూరిత వాయువు?

జ. SO_2

59. సల్ఫర్ డై ఆక్సైడ్ ఫౌంటెన్ ప్రయోగం ద్వారా గమనించేది?

జ. SO_2 నీటిలో ఎక్కువ కరుగుతుంది, దీనికి ఆమ్ల లక్షణం ఉంది.

60. $3Mg + SO_2 \rightarrow MgS + 2MgO$ రసాయన చర్యలో ఆక్సీకరణి, క్షయకరణిని గుర్తించండి?

జ. ఆక్సీకరణి – SO_2 క్షయకరణి – Mg

61. సల్ఫర్ డై ఆక్సైడ్ వేటి సమక్షంలో ఆక్సిజన్‌తో చర్య చెంది సల్ఫర్ ట్రై ఆక్సైడ్‌ను ఏర్పరుస్తుంది?

జ. ప్లాటినం

62. సల్ఫ్యూరస్ ఆమ్లం ఫార్ములా?

జ. H_2SO_3

63. తేమ సమక్షంలో SO_2 వాయువు పదార్థాల రంగును పోగొట్టడానికి కారణం?

జ. SO_2 విడుదల చేసిన హైడ్రోజన్ వల్ల

64. 2[H] + రంగుకలిగిన పదార్థం $\rightarrow$ రంగులేని పదార్థం. ఏ చర్య?

జ. క్షయకరణ చర్య

65. విరంజనం చెందిన పదార్థం + గాలిలో ఆక్సిజన్ $\rightarrow$ రంగు కలిగిన పదార్థం. ఏ చర్య?

జ. ఆక్సీకరణ చర్య

66. సల్ఫర్ డై ఆక్సైడ్ వేటి సమక్షంలో విరంజనం చెందుతుంది?

జ. తేమ సమక్షంలో

67. గాలి కంటే బరువైన వాయువులను ఏ పద్ధతిలో సేకరిస్తారు?

జ. గాలి ఊర్ధ్వముఖ స్థాన భ్రంశం